దంటే కేకలెడతాను-" అంది తీవ్రంగా. రత్తి తిరస్కారం సింహాద్రికి మరింత పట్టుదల, పగరేపింది.

"ఎట్టు, కేకెడితే- సంజెవేళ అప్పనేకుండ చూసి గుడిసెలో దూరి మీదడ్డది అని నేనూ సెప్పగలను- పెద్ద నిప్పునాటి పతివత వోజులు మాని రాయె. నిప్పుతో సెలగాటాలడ్డం యీ సింహాద్రికి కొత్తకాదులే- రా- రా- మల్లీ మీ అప్పవస్తది"- అంటూ బలంగా మంచం మీదకి తోసాడు సింహాద్రి. ఆ తెగింపుకి, ఆ ఆరోపణకి ఒక్క క్షణం దిక్కుతోచని దానిలా వుండిపోయింది. ఆమెవళ్ళు నిప్పులా మండింది. ఆమె వూపిరి సెగలు పొగలు కక్కింది, ఒక్క ఉదుటున బలం కూడకట్టుకుని సింహాద్రిని వొక్క తోపు తోసింది.

"అవునురా, నిప్పునేరా నేను- నిప్పుతో చెలగాటం అడితే బూడిదే మిగులు తుందిరా-" అంటూ ఒక్క ఉరుకున రాటకి కట్టిన కిరసనాయిలు సీసా తీసి సింహాద్రి మీద వంపి, సింహాద్రి ఏం జరిగేది తెల్చుకునే లోపలే అగ్గిపుల్ల గీసి విసిరేసింది— భగ్గున మంట- కెవ్వున కేకవేశాడు సింహాద్రి. "సావు నంజుకొడకా యీ రోజుతో నీ పీడ యిరగడయింది. వరేయ్- యీ అగ్గిపుల్ల నిప్పు రాజెయ్యడానికే కాదురా, నిప్పు ఆర్పుతుంది కూడారా. నా గుండెల్లో నిప్పు చల్లారిందిరా యిన్నాళ్ళకి- వికటంగా నవ్వి గుడిసెనుంచి బయటికి పరిగెత్తింది రత్తి.

('జనసుధ' సౌజన్యంతో)

★

# సబ్బుబిళ్ళ

పెద్దోళ్ళ ఆశలు, కోరికలు ఆకాశాన్నంటే వయినా
ఇట్టే తీరుతాయి-తీర్చుకుంటారు!
చిన్నోళ్ళవి చిరు కోరికలయినా - వాటిని
పరిస్థితులు తారుమారు చేస్తాయి-
దేవుడూ గారడీ చేసేస్తాడు!
ఇదే సబ్బుబిళ్ళ చేసిన గారడి కథ!

సబ్బు బిళ్ళ! ఘుమఘుమ లాడ్తూ కోవాబిళ్ళరంగులో, కోడిగుడ్డు ఆకారంలో వుండే నబ్బుబిళ్ళ అంటే పదమూడేళ్ళ రత్తికి ఎంతో ఇష్టం! అమ్మగారు స్నానం చేసి వచ్చాక, బట్టలు తీసుకొచ్చేనెపంతో వెంటనే బాత్‌రూంలో దూరి ఆ వాసన ఆఘ్రాణించడం రత్తి దినచర్యలో ఒక ఘట్టం- 'స్నానం చేశాక బాత్‌రూమంతా ఎంతలా ఘుమఘుమ లాడ్తుంది! తెల్లటి అమ్మగారు మల్లెపూవులా, తెల్లబియ్యం అన్నంలా మరింత మెరిసిపోతారు ఆ నబ్బుతోమ కున్నాక' అనుకుంటుంది రత్తి. దగ్గరనించి వెడుతుంటేనే ఘుమఘుమ లాడిపోతారు. దేముడి గదిలో కర్పూరం, గంధం అగరువత్తులు కలిసిన ఏదో సువాసనలా ఆ నబ్బు వాసన రత్తిని ఏదో మత్తులో ముంచుతుంది. అలాంటి సబ్బుతో ఒకసారి ఒళ్ళు తోముకుని స్నానం చేయాలని రత్తికున్న ఏకైక కోరిక! ఆశ! కొనాలంటే రెండు రూపాయల పైనుంట దని అమ్మగారు చెప్పింది. 'గంజికేనేదు. రెండు రూపాయలెట్టి నబ్బు కొనాలంటే గుంటనంజా' అంటూ తల్లి తిట్టింది, రత్తి ఏకైక కోరిక వినగానే, తరువాత చాలా రోజులు రత్తి అలిగి, సాధించి, ఏడ్చి, ఆఖరికి తల్లిని నబ్బుకొనడానికి వప్పించింది. కానీ తీరా తల్లి కొని తీసుకొచ్చిన నబ్బు చూసే నరికి మరింత ఏడుపు ముంచుకు వచ్చింది రత్తికి. ఎర్రగా, మందువానన వేస్తూ కంపు కొట్టిన నబ్బుచూసి విసిరేసింది. 'నీ అమ్మ కడుపుడక, నబ్బుబిళ్ళ అని గీ పెట్టినావుకందా అని తెస్తే ఏం మాయదారి రోగమే!' తిట్టింది తల్లి. 'ఛీ పాడువానన, ఇదేటి నే నడిగినాను' కయ్యిమంది రత్తి. 'నబ్బంటే అవొకటే నేంటి, అదేందో అమ్మగారి నడిగి సొప్పక నా మీద ఇరుసుకు పడతావు. సావునంజా' తిట్టింది తల్లి. వ్రతం చెడ్డా ఫలం దక్కనందుకు, రత్తి మనసులో బాధ నబ్బు కొనాలనే కోరికని మరింత పెంచింది.

బాత్‌రూంలో ఆ నబ్బుబిళ్ళ రత్తి మనసుని చెదరగొడ్తోంది. నీలి రంగు నబ్బు పెట్టిలో ఆ సగం అరిగిన నబ్బుబిళ్ళ తీసుకోవాలన్న కోరికని రత్తి అదుపులో పెట్టుకోలేకపోతోంది. అటు ఇటు చూసింది. 'అమ్మగారు బెడ్‌రూంలో ఉంది. పిల్లలు స్కూలుకి, అయ్యగారు ఆఫీసుకి వెళ్ళారు. యింకెవరు చూస్తారు? నబ్బేదంటే, ఏమయిందని అమ్మగారు కేకేస్తే ఏం చెప్పాలి? ముందుకి వెళ్ళబోయిన చెయ్యి వెనక్కి లాక్కుంది రత్తాలు. అమ్మగారికి తెలిస్తే బతకనియ్యదు. తన్ని తగిలేస్తుంది! హాయిగా కడుపునిండా తినే అవకాశముండదు. తల్లికి దొంగతనం చేసినట్టు తెలిస్తే బతకనియ్యదు. 'దొంగతనం చెయ్యలేదు అమ్మగారిచ్చింది' అని అడిగితే చెప్పొచ్చు తల్లికి- వచ్చిన చిక్కల్లా అమ్మగారే ఖరాఖండి మనిషి. ఏమాత్రం తప్పున్నా క్షమించదు. అయ్యగారు దేవుడు గాని, అమ్మగారు అమ్మో అనుకుంది రత్తి. అమ్మగారినడిగితే ఇస్తుందా? సగం అరిగిపోయిందని చెపితే? ఎలుకలు ఎత్తుకు పోయాయంటే? ఆ ఆలోచనకు రత్తి మనసుగెంతింది. ఆ....అలా చెబితే సరి.

అమ్మగారికి ఎలుకలు ఎత్తుకు పోయాయన్న నమ్మకం కలిగించాలి. అటు ఇటు చూసి రత్తి ఆ నల్లబిళ్ళ తూముకాడ పడేసింది. సాయంత్రం ముఖం కడుక్కోడానికి వెళ్ళిన అమ్మగారు రత్తి నడిగింది, రత్తి, అటు ఇటు వెతికి 'ఇదోనండమ్మా తూము కాడ పడింది. ఎలకలు ఈడ్చిపడేసినాయి గామోలు....' అంది అమాయకంగా, 'పాడు ఎలకలు పట్టపగలే ఈడ్చుకు వెళ్ళాయి, క్రింద వదిలేయకుండా పైన పెట్టు' అంటూ అర్థరిచ్చింది. రత్తికి ఉపాయం దొరికిపోయింది.

ఒకరోజు మైబిచ్చి మూడో రోజు ప్లానును అమల్లో పెట్టింది రత్తి. అమ్మ గారు తలంటుకుంది- బాత్‌రూములో కూడా తుడవడానికి యింకొంతసేపు పడుతుంది- యిదే మంచి అవకాశం- వణుకుతున్న చేతుల్తో చటుక్కున నల్లబిళ్ళ తీసి రొంటిని దోపుకుని వోణి సరింగావేసుకుంది ఏం ఎరగనట్టు బట్టలుతక సాగింది బయట-

సాయంత్రానికి గాని ఉరమదనుకున్న ఆకాశం ఉరుమేలేదు! ఏకంగా పిడు గులు కురిపించింది- 'రత్తీ!' బాత్‌రూంలోంచి అమ్మగారు రంకెవేసినట్టు అరిచింది. కొంప మునిగిపోయినట్టుగా. రత్తి గుండాగిపోయింది. అమ్మగారు ఇప్పుడెందుకు బాత్‌రూంకి వెళ్ళినట్టు....అదురుతున్న గుండెలతో, వణుకుతున్న కాళ్ళతో వెళ్ళింది రత్తి. 'ఇక్కడ నా ముక్కు పుడక పెట్టాను ఏదే?!' అని కలకర పడుతూ అరిచింది. 'ముక్కు పుడకా?' రత్తి తెల్లముఖంవేసింది నల్లబిళ్ళేది అన్న ప్రశ్నకి బదులు, ఎదురు చూడని ఆ ప్రశ్నకి జవాబు, రత్తి ఆలోచించనేలేదు. వెర్రి ముఖంతో 'నాను సూడలేదమ్మగారూ' అంది బితుకు బితుకు చూస్తూ. 'చూడక పోవడం ఏమిటి? తలంటి పోసుకుంటూ తీసి ఈ గూట్లోనే పెట్టాను. చీర కట్టుకొచ్చే సరికిలేదు! గది కడిగావు, నీవుతప్ప ఇంకెవరు వచ్చారు' ఈ రెండు నిమిషాలలో అనుమానంగా చూస్తూ తీక్షణంగా నిలేసింది. రత్తి కాళ్ళలో వణుకు ఎక్కువైంది. భయంతో వళ్ళు చెమట పట్టింది- 'నిజంగా నాను సూడనే లేదమ్మా-' ఏడుపు గొంతుతో అంది.

'మళ్ళీ అదేమాట- యీ రెండు నిమిషాలలో ఏ దొంగలువచ్చి పట్టుకు పోయారు? నిజంచెప్పు. తీసావా- దొంగతనం కూడా నేర్చుకుంటున్నావా- అదేం మామూలు ముక్కుపుడక అనుకుంటున్నావా? రవ్వలరాయి ముక్కుపుడక, రాయే ఐదువందలు తెలుసా- చెప్పు? తీసావా ఎక్కడ పెట్టావు తీయి' అందిహుంకరిస్తూ.

'నత్తె పమాణకంగా నాను సూడానేదు, తియ్యనేదు.....ఇక్కడెక్కడో పడి పోయుంటది....' బిక్క మొహం వేసింది.

'గూట్లో పెట్టింది కిందకి ఎలావస్తుంది? పోనీ వెతుకు. ఊ....వెతికితీయి.... అన్నట్టు యిక్కడ నల్బేది?' ఏదయితే అడగకూడదని దేముడ్ని ప్రార్థించిందో ఆ

ప్రశ్న రానే వచ్చింది. రత్తి తడబడ్తో 'తెలీదమ్మా.... ఎలకయీడ్చుకు పోయుం టుంది' పాలిపోయిన మొహం. ఆ కళ్ళల్లో బెరుకు అమ్మగారికి పట్టించేసాయి. అను మానంగా చూస్తూ 'తెలీదూ....నీ మొహం చూస్తేనే తెలుస్తూంది. దొంగముండా, ఈ దొంగతనాలు ఎప్పటినుంచి ఆరంభించావు? ఛీయి! ఆ పరికిణీ దులుపు- ఆ జాకట్టు విప్పు' అంటూ, పరికిణీ కుచ్చెళ్ళు పట్టుకు లాగిందావిడ.

ఆనాడు ద్రౌపదీ వస్త్రాపహరణంనాడు నిండు సభలో నిస్సహాయంగా సిగ్గు, అవమానాలతో కుంచించుకు పోయి నిలబడి నట్టు రత్తి వణుకుతూ నిల్చుంది. బొడ్డున దోపిన నవ్వు విళ్ళ కింద పడగానే నిండు సభలో మానభంగం జరిగిపోయి నట్టు అయిపోయింది రత్తి పని. నల్ల బడ్డ మొహంతో, సిగ్గుతో, అవమానంతో, భయంతో అమ్మగారి మొహం చూడలేక తల దించుకొంది రత్తి.

అమ్మగారి ముఖంచూసుంటే-నవ్వువిళ్ళవంక ఆశ్చర్యంగా చూస్తున్న ఆమె చూపులతో రత్తిచూపులు కలిస్తే- రత్తి అంతకంటే ఆశ్చర్యపోయేది! ఆ నవ్వుకి అంటుకొని వుంది-వంటి వజ్రపు పొడి ముక్కుపుడక!!

తరువాత ఎంత భాగోతం జరగాలో అంతా జరిగింది. అమ్మగారు- 'గుండెలు తీసిన బంటని' గుండెలు బాదుకుంది. ఎంత అడిగినా తెలీదని భోరుమన్న రత్తి చేత నిజం చెప్పించలేని ఆశక్తతకి కోపంవచ్చి రత్తిని బాదింది. రత్తి తల్లికి కబురెళ్ళి అది వచ్చి, మరి రెండు బాదులు బాదింది కూతుర్ని. ఎంద రడిగినా-నవ్వు తీసానని వప్పుకుంది. కాని, ముక్కుపుడక సంగతి తెలీదు. మహాప్రభో అంటూ ఏడ్చింది—దాని మాటలు ఎవరూ నమ్మలేదు-ఓపికున్నంత వరకు తిట్టి, మళ్ళీ గడప తొక్కొ ద్దంటూ తరిమేసింది అమ్మగారు.

'రత్తి ముక్కు పుడక తీయలేద'ని చెప్పగలిగిన భగవంతుడూ నోరుమూసు కున్నాడే- అమ్మగారు స్నానం చేస్తూ నవ్వుంటించుకుని? కళ్ళు మూసుకుని నవ్వు విళ్ళ పెట్టెలో బదులు- గూట్లో పెట్టిందని, గూట్లో వున్న ముక్కుపుడక తడినవ్వు విళ్ళని అంటుకుందని, కళ్ళు తెరిచి మళ్ళీ నవ్వువిళ్ళ పెట్టెలో పెట్టేసిందని, ముక్కు పుడక నవ్వువిళ్ళకి అంటుకోడం-పెట్టిన అమ్మగారికీ, తీసిన రత్తికీ తెలీదని చెప్ప లేని నవ్వువిళ్ళని దుమ్మూ ధూళి కడుక్కుందుకు కన్నీర్తి పడి తీస్తే-మరింత దుమ్ము ధూళి (కళంకం) మాత్రం కొట్టగలిగింది ఆ నవ్వువిళ్ళ!

(స్నేహ సౌజన్యంతో)

★